జగపతిరాజు కథ అనే వీరగాథలో గమ్మత్తయిన పద్య పాదాలు చూడండి.

జగపతిరాజు గారు, విజయనగరము నుంచి పెద్దాపురం దాకా అంచెల గుర్రాల మీద స్వారీ చేస్తూ వచ్చారు అని చెప్పడానికి పాదం ఎలా వచ్చిందో చూడండి. ఇది శ్రీ తంగిరాల వెంకటసుబ్బారావు వారి వీరగాథలు పుస్తకం నుంచి గ్రహించబడింది. వారికి అభ్యంతరం ఉన్న యెడల తెలియచేసినచో తప్పక తొలగించబడుతుంది. కలిగిన అసౌకర్యానికి మన్నించమని

విధేయుడు
వంశీ

కోట లోపలా గుర్రమెక్కేను జగపతి మహారాజు
తల్లి దేవిడీ దాటేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
సంతపేటకీ వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
భీమసింగూ వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
అనకాపల్లీ వచ్చేసరికీ గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
సబ్బారమూ వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
కశింకోటా వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
గొల్లప్రోలు వచ్చేసరికి గుర్రం చచ్చింది


PDF created with pdfFactory trial version www.pdffactory.com

అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
నందిక పాడూ వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
పిఠాపురం వచ్చేసరికి గుర్రం చచ్చింది
అక్కడి గుర్రం ఎక్కారండీ జగపతి మహారాజు
పెద్దాపురమూ సంతపేటకీ ఢకీలు పడ్డారు

Keywords: jagapati maharAju, vijayanagaram mahArAju, peddApuram, nandika pADu, peddApuram santa, gurram, gollaprolu, kaSimkOTa, piThApuram, dEviDI



PDF created with pdfFactory trial version www.pdffactory.com